
# హైదరాబాద్ రిటర్న్

## జోడిగుండు నరసింహమూర్తి



"ఏం బావా—హైదరాబాద్ వెళ్తున్నావుటకదా—శుభం. వెళ్ళిరా. కానీ, అక్కడ కొద్ది జాగ్రత్తగా ఉండాలి. కన్ను తెరిచి మూసేంతలో మోసం చేసేస్తారు. అందులో నీకు తెలుగు తప్ప ఇంకో భాష రాదాయె. అక్కడ తెలుగువాళ్ళు కూడా ఉర్దూలోనే మాట్లాడుతారు. ఎలా నెగ్గుకొస్తావో ఏమిటో!" పరామర్శతో కూడిన హెచ్చరిక చేశాడు వెంకట్రావు పాపయ్య పంతుల్ని.

"నిమ్మిట్రోయ్—ఏ అమెరికా వెళ్ళే వాడితోనో చెప్పినట్లు చెప్తున్నావ్... హైదరాబాద్ అంటే ఏం దిగి వచ్చిందా? అక్కడికి వెళ్ళి రావడం అదేమైనా బ్రహ్మవిద్యా?" తేలిగ్గా తీసేశాడు పంతులు.

"అలాలికా వెళ్ళేటట్లయితే ఏ జాగ్రత్తగా చెప్పక్కర్లేదు. అక్కడ వంద రూపాయల నోటు రోడ్డు మీద పారేసుకున్నా ఎవ్వడూ దాని వంక చూడడు సరికదా, మళ్ళీ నువ్వొచ్చేదాకా అక్కడే ఉంటుంది. నువ్వెళ్ళేది హైదరాబాద్ కాబట్టే ఇంత ఇదిగా చెప్తున్నాను. సరే, ఇంతకూ ఎప్పుడు ప్రయాణం?" అడిగాడు వెంకట్రావు.

"ఇంకా ఎప్పుడనా... ఈ రాత్రి బస్సుకే రిజర్వేషన్ చేయించేశాను... పొద్దున్నకల్లా అక్కడ ఉండడం పూర్తవుతుంది." సంతోషంతో జవాబిచ్చాడు పంతులు.

నిజంగా పాపన్న పంతులికి హైదరాబాద్ వెళ్ళటం అంటే అమెరికా వెళ్తున్నట్లే ఉంది. ఎప్పుడూ జిల్లాల పొలిమేరలు దాటినవాడు కాదు. పల్లెటూళ్ళు తప్ప పట్నం జీవితాల సంగతి తెలిసినవాడు కాదు. అందుకే హైదరాబాద్ ప్రయాణమంటే మహా ఉబలాటగా ఉంది. నగరం చూడాలని పంతులుకు చాలాకాలం నుంచి ఉంది. ఊళ్ళో ప్రతివాడూ "ఎక్కడ్నుంచి వస్తున్నావయ్యా?" అంటే, "హైదరాబాద్ పనిమీద వెళ్ళొస్తున్నాను" అని జవాబిచ్చేవాడే... దానితో పాపయ్య పంతులికి ఆ కోరిక బలపడిపోయింది. అక్కడ విశేషాలు చాలా ఉన్నాయట. చార్మినార్, గోల్కొండ, జూ-పార్క్—ఇలాంటి వెన్నో. దేశంలో అది అయిదో పెద్ద నగరంట. ఆ నగరం సౌందర్యం కళ్ళతో చూడాలే తప్ప వర్ణించడం అసాధ్యమట. హైదరాబాద్ చూసొచ్చినవాళ్ళు ఇలా చెప్తుంటే పంతులికి హైదరాబాద్ ఏదో వంకతో వెళ్ళి చూసొచ్చేయాలి అన్న కోరిక బలపడిపోయింది.

ఇన్నాళ్ళకు అదృష్టవశాత్తు ఆ అవకాశం వచ్చింది. సికింద్రాబాద్‌లో తన వేలు విడిచిన మేనమామ కూతురాలి పెళ్ళి అని శుభలేఖ వచ్చింది. ఇంకేం—పెళ్ళికి వెళ్ళినట్లుంటుంది. ఊరు చూసినట్లుంటుంది. పుణ్యం పురుషార్థం కలిసి వస్తాయని ప్రయాణమయ్యాడు. మొత్తానికి అయిదు వందల రూపాయలు పెట్టెలో వేసుకుని సిద్ధమయ్యాడు.

తెల్లవారి ఆరు గంటలకల్లా బస్సు హైదరాబాద్ బస్‌స్టాండ్‌లో ఆగింది. పంతులు తన పెట్టె, బేడా క్రింద దింపి రిక్షా కోసం ఎదురు చూస్తున్నాడు ఎకాయెకిన వాళ్ళింటికే వెళ్ళొచ్చు. కానీ అంత పొద్దునే అక్కడికి వెళ్తే స్నానం, సంధ్యా కుదురుతాయో లేదో పెళ్ళింట్లో... అందులో ఈ పట్నంలో కొంపలన్నీ ఇరుకు గదా. శుభ్రంగా ఏదో హోటల్‌లో గది తీసుకుని పనులు కానిచ్చుకుంటే మంచిది. బస్సులో పక్కాయన నడిగి అన్ని విషయాలు తెలుసుకున్నాడు. ఆయన పంతులికి అన్ని మెలకువలు చెప్పాడు. 'కొత్తవాడిలా కాకుండా పాతవాడిలా సంచరిస్తే ఎవ్వరూ మన జోలికి రారు. ఖర్చులు సగానికి సగం తగ్గుతాయి' అనేది ఆయన దగ్గర నుండి గ్రహించాడు. కోఠీలో ఏదో లాడ్జి పేరు చెప్పి, అక్కడ బస చెయ్యమని కూడా చెప్పాడు.

బస్సు ఆగగానే ఆటోవాళ్ళు, రిక్షావాళ్ళు పంతుల్ని చుట్టుముట్టేశారు. ఒక రిక్షా వాడు పంతుల్ని "ఏడకు పోతవ్?" అన్నాడు పెట్టె, పరుపు చుట్టా చేత్తో లాగేస్తూ. పంతులికి తల కొట్టేసినంత పనయింది పొద్దున్నే, వాడు ఏకవచనంతో సంబోధించినందుకు.

"వీడి మొహం కూడా—మంచీ మర్యాదా బొత్తిగా లేనట్లే ఉంది వీడికి? చెట్టంత పెద్దమనిషిని పట్టుకుని అంత అగౌరవంగా మాట్లాడ్తాడా? చస్తే వీడి రిక్షా ఎక్కకూడ"దని నిర్ణయించుకొని "ఎక్కడకూ పోనక్కర్లేదు కాని సామాను అక్కడ పెట్టుకుంటాను" అంటూ వాడిని విదిలించికొట్టాడు.

ఇంకో రిక్షావాడు "ఎక్కడికి పోవాల్నో చెప్పరాదా తీసక పోతాము గదా!" అన్నాడు. ఈ ప్రశ్న కొంత సబబుగా, గౌరవంగా అనిపించి కోఠీలో లాడ్జి పేరు చెప్పి "ఏం తీసుకుంటావ్ చెప్పు. పెద్ద దూరం లేదు. నడవలేక కాదు" అంటూ పెద్ద తెలిసిన

వాడిలా మాట్లాడాడు, అసలు రిక్షా ఎక్కటం ఇంట్రెస్టు లేనట్లుగా మొహం పెడుతూ.


"సార్ పైసా ఇవ్వు...ఎక్కు" అన్నాడు వాడు కారా కిళ్ళీ నములుతూ...పంతులికి మళ్ళీ అహం దెబ్బతిన్నా పైకి ఏమీ అనలేదు. ఈ ఊళ్ళో రిక్షావాళ్ళకు అసలు ఉచ్చనీచాలు తెలిసినట్టు లేదు. తన ఊర్లో పంట ఎకరాలు ఉన్న కామందు కూడా "పంతులుగారూ! కులాసాయేనా అని మర్యాదగా పలకరిస్తాడే...ఏదో ఏడ్వారులే" అని అనుకుని "ఎంతిమ్మంటావ్?" అని మళ్ళీ అడిగాడు.

"సార్ పైసని చెప్పిన్న కదా..." అన్నాడువాడు. పంతులుకి ఏమిటో అయోమయంగా ఉంది పాట్ అంటే ఎంతో అవి. హటాత్తుగా గుర్తొచ్చింది—ఇంట్లో తన మనమడు హిందీ పాటాలు చదువుతూంటే వినేవాడు—ఏక్—ఒకటి, దో—రెండు...సార్..ఏడు..అంటూ. 'వీడి కడుపుడకా — ఏడు పైసలు అడుగుతున్నాడా ఇంత ఆర్భాటంచేసి ...వాడిమీద విపరీతమైన

PHILIPS

ఫిలిప్స్

కొత్త ఫిలిప్స్ 3-బ్యాండ్ల
కమాండర్
ఒక యంత్రరూప అద్భుతం




రూ. 470/-*

• అద్వితీయమైన ఎర్గనామిక్ డిజైన్
• బ్యాండ్ మార్చుకొనేందుకూ, ఆన్-ఆఫ్ చేసుకొనేందుకూ టాగల్ స్విచ్‌లు
• సెట్‌లో ఒక అడాప్టర్ యూనిట్ అమర్చుకొని సులువుగా కరంటుకు కూడా మార్చుకోవచ్చు.
(అడాప్టర్ మాడల్ 3012. రూ. 55/-*)

*చిల్లరగా అమ్మే గరిష్ట వెల, ఎక్సైజ్ డ్యూటీతో సహా. రాష్ట్ర అమ్మకం పన్ను, ఇతర స్థానిక పన్నులు అదనం.

సర్వశ్రేష్ఠమైనదానినే మీరు పొందాలని మా వాంఛ.

CASPR-657-203 TL

ఏడకొండు రూపాయలు అటోవా? ఎండో బాగా మోసం చేశాడు వెధవ. నాలుగు రూపాయలకన్నా ఆటోవానికి వీల్లేదు' అని చెప్పటంతో పంతులు గుండె ఒంతా బేజారెత్తి పోయింది. పెళ్ళి అయ్యాక ఒకరి సహాయంతో బస్సు ఎక్కి లాడ్జింగ్ లోకి వచ్చి పడ్డాడు.

మర్నాడు గోల్కొండ చూడాలని నిర్ణయించుకున్నాడు పంతులు. అసలే వేసవి కాలం. ఎండ మండిపోతూంది. బస్సు ఎంతకూ రావట్లేదు. ఈ లోపల ఒకడు "జపాన్ మేక్ కూలింగ్ గ్లాసెస్ తీసుకుంటారా, మాస్టారూ?. . . ఫస్టు క్లాస్ మోడల్" అంటూ నల్ల కళ్ళద్దాలను తీసుకువచ్చి చూపించాడు పంతులికి. "ఒద్దు. అక్కర్లేదు" న్నాడు క్లుప్తంగా. "ఒక్కసారి పెట్టుకొని చూసి బాగుంటేనే తీసుకోండి, మాస్టారూ— బల వంతం లేదు" అంటూ వద్దంటున్నా పంతులు కళ్ళకు తగిలించేశాడు. ఎండలో చిటచిట లాడుతున్నవాడికి ఒక్కసారిగా వెన్నెల్లో విహరిస్తున్నట్లుంది పంతులికి. 'ఆహా, ఎంత హాయిగా ఉంది! దీని దుంపతెగ, ఇందుకే అనుకుంటా. ఈ పట్నం వాళ్ళు ఇరవై నాల్గు గంటలు ఇవి పెట్టుకు తిరుగుతారు.' అనుకుంటూ కాస్త మెత్తబడ్డాడు.

"పదిహేను రూపాయలు ఇచ్చి తీసేసుకోండి. ఇది ఒక్కటే మిగిలింది. పొద్దున్నుంచీ డజనుకు పైగా అమ్ముడయ్యాయి." అన్నాడు వాడు. పంతులికి ఆ కళ్ళజోడు వదిలిపెట్ట బుద్ధేసింది కాదు. కళ్ళకు అలాగే తగిలించుకుని బేరం ఆడటం మొదలు పెట్టాడు. అప్పటికే కొద్దిదెబ్బ తిని ఉండటంతో జాగ్రత్తగా ఉండాలని, నిక్కచ్చిగా బేరం ఆడాలని నిర్ణయించుకున్నాడు. పట్నంలో ఎవరెంత రేటు చెప్పినా దానిలో సగానికి అడగాలి అని ఎవరో చెప్పగా విన్నాడు అంతకుముందు. అందుకనే ఇరవై రూపాయలకు అడిగాడు.


వాడు ఎంతో నష్టం వాటిల్లి పోతున్నట్లు బాధపడిపోతూ, "అఖరిబేరం మొహ్మంలుకిలీస్కోండి— పెద్ద వారికి ఇచ్చిం తర్వాత వెనక్కి తీసుకోటం భావ్యం కాదు" అంటూ చివరికి పాతిక రూపాయలకు దాన్ని అంటగట్టి వెళ్ళి పోయాడు. మొత్తానికి పదిహేను రూపాయలు తగ్గిందన్న సంతోషం పంతుల్ని ఆవరించింది.

గోల్కొండ వెళ్ళే బస్సు ఎంతసేపటికీ రావడం లేదు. కళ్ళు చల్లగా ఉన్నా ఒళ్ళంతా తాపం ఎత్తి పోతూంది. గంట గడిచింది. బస్సు రాలేదు. ఏమిటో కానీ కళ్ళు మంటలు పుట్టటం మొదలు పెట్టాయి. చూస్తుండగానే కళ్ళు అన్నం ముడుచుకుపోతూంది. రాను రాను అద్దాలు కరిగి పోటం మొదలు పెట్టాయి. 'కొంప మునిగిందిరా బాబూ— వాడేదో ప్లాస్టిక్ అద్దాలు ఇచ్చేశాడు' అని బిక్కచచ్చిపోతూ నానా యాతన పడి పోతూంటే గోల్కొండ బస్సు వచ్చి ఆగింది. చప్పున ఈ పని కూడా కానిచ్చుకుని హైద్రాబాదు విడిచి పెట్టేయటం శ్రేయస్కరం అనుకొని వడుతూ లేస్తూ బస్సు ఎక్కాడు. బస్సు వేగంగా బయలు దేరింది. ఎంతసేపటికీ కండక్టర్ తన దగ్గరికి రాటం లేదు. పోనీ ఎంత తగ్గినా తగ్గినట్లే అనుకొని నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నాడు. హఠాత్తుగా బస్సు ఆగింది. లోపలికి పోలీసు లాంటి వాళ్ళొచ్చి 'మీ టిక్కెట్ ఏదీ' అంటూ అడగటం మొదలు పెట్టారు. పంతులు 'కండక్టర్ ఇవ్వలేదు' అన్నాడు. "యాభై రూపాయలు కట్టు" అంటూ వాళ్ళు జేబులో ఉండి డబ్బు లాక్కున్నంత పని చేశారు. పంతులు గట్టిగా వారించాడు. అరిచాడు.. తిట్టాడు. అంతే— ఫైన్ పెరిగిపోతూంది. ఆఖరికి చచ్చినట్లు ఇరవై రూపాయలు కట్టుకుని బయట పడ్డాడు పంతులు. గోల్కొండ కాదు కాని వీపు విమాన డోలు దెబ్బ తిన్నాడు. ఏదో విశ్వయాని కొచ్చేశాడు పంతులు.

* * *

"ప్రయాణం ఎలా జరిగింది, బావా?" రాగానే అడిగాడు వెంకట్రావ్.

"నా శ్రాద్ధంలా జరిగింది. నా బుద్ధి గడ్డి తిని చెప్పినా విన్పించుకోకుండా వెళ్ళాను. పెద్ద అనుభవం జరిగిందిలే నాకు" అంటూ పూసగుచ్చినట్లు వెంకట్రావుకు చెప్పి బావురుమని ఏడ్చినంత పని చేశాడు పంతులు. *



national-610 A